నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | నవంబర్ 10, 2024 | www.navatelangana.com

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

• ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్దూ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా విద్య వ్యవస్థ కు ఎంతో తీవ్ర నష్టం జరిగిందని, ఉపాధ్యాయ నియామకాలు చేయకపోవడం చేత పది సంవత్సరాల విలువైన కాలాన్ని విద్యార్థులు నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యా వ్యవస్థ ను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వ పాఠశాల లో ఖాళీ గా ఉన్న 11 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ పునరుజ్జీవనం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక సంఖ్యలో పేద మధ్య తరగతి విద్యార్థులే ఎక్కువగా చదువు కుంటారని, ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు వేసే అవకాశం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని కాబట్టి వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారు మంచి లక్ష్యాలను సాధించడానికి మీరు తర్ఫీదు ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం ఉర్దూ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే గారు ఉర్దూ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఖాజా కుతుబుద్దీన్, షకీల్ అహ్మద్, అన్సారి, మమ్మద్ నజాముద్దీన్, అబ్దుల్ సలాం ఖాన్, నీయాం సిద్ధికి , ఎయంఒ దుంకుడు శ్రీనివాస్, గట్టు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో నిండు గర్భిణి మృతి

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన వివాహిత. నిండు గర్భవతి శశికళ (29). లోకిరేవుకు చెందిన సంఘటన ఆ గ్రామంలో తీవ్ర కలకలం సృష్టించింది.సంఘటన వివరాలు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లోకి రేవు గ్రామానికి ఎరుకలి శివతో శశికళ కు ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వారికి మొదటి కూతురు (6) పుట్టి కొన్ని రోజులకే మృతి చెందిందని తెలిపారు. మరోక సంవత్సరం కూతురు ఉందని, ప్రస్తుతం శశికళ 7నెలల గర్భవతి అని కుటుంబ కలహాలతో ఇంట్లో ఉరేసుకుని చని పోయిందని శశికళ చిన్నమ్మ సరళ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.శశికళ చిన్నమ్మ సరళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి

• జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్



నవతెలంగాణ నవాబ్ పేట

ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్ కొల్లూరు గ్రామ సర్వేలో పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ,కుల సర్వేలో భాగంగా ఈరోజు అధికారులు సమగ్ర వివరాలు నమోదు కార్యక్రమం ప్రారంభించారు.పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న మాట్లాడుతూ కుటుంబ సభ్యుల వివరాల నమోదుకు,యజమానులపై ఎలాంటి ఒత్తిడి ఉండబోదని,స్వచ్ఛందంగా చెప్పే వారి వివరాలను నమోదు చేసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురుకుంట గ్రామ సర్వేలో నవాబ్ పేట్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొవళ్ళ రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దామోదర్ సురేష్ మాదవులు కొల్లూరు గ్రామ సర్వేలో ఖాజా మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జరిగిన నూరేండ్ల నాఊరు గాయకుల ఎంపిక

• రచయిత వరంగల్ శ్రీనివాస్.





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

100 సంవత్సరాల పూర్వ సహజమైన పల్లె జీవన విధానం సాంస్కృతి సాంప్రదాయాలు మావూరు నాయకుల ఎంపిక కార్యక్రమం విజయవంతం అయ్యిందని న్యాయ నిర్ణయత యోగ వ్యవహరించిన రచయిత వరంగల్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోనీ రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ లో జరిగిన నూరేండ్ల నా ఊరు గేయ కావ్యానికి గాయకుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంపికకు సుమారు 140 మంది ఉమ్మడి జిల్లా కళాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు అని తెలిపారు. 100 సంవత్సరాల పూర్వం సహజమైన పల్లె జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కళ్లకు కట్టినట్టుగా రచించి, రాబోయే తరాలకు ఈ విలువైన చరిత్రను అందించాలనే ఉద్దేశంతో 243 చరణాల గేయకవ్యాన్ని 243మంది మట్టిలో మాణిక్యాలాంటి గొంతులను ఏరి పాడించి జానపద కళా రంగంలో నూతన ఒరవడి సృష్టించేందుకు వినూత్నమైన ఆలోచనతో ఈ యొక్క బృహత్తరమైన కార్యక్రమం జరిగిందన్నారు. కొన్ని సంవత్సరాల తర్వాత జానపద కళా రంగంలో సంచలనం సృష్టిస్తున్న నూరేళ్ల నాఊరు గేయకావ్యం కళాకారులందర్నీ నూతన ఉత్తేజంతో నిర్వహించామన్నారు. జిల్లా జిల్లాలో కళాకారులు చూపుతున్న ఆదరణ సంతోషాన్ని కలిగిస్తుందని, కళాకారులు ఇదేవిధంగా ఐక్యతగా ఉంటూ కలలను ఆదరిస్తూ కళాకారులను గౌరవిస్తూ ఉంటే కళా రంగానికి ఎంతో బలమని అన్నారు. కార్యక్రమంలో లిరవిశంకర్, జయప్రకాష్, జక్కగోపాల్, రేలారే ప్రసాద్, డప్పు స్వామి, గోల్కొండ బుచ్చన్న, జూపాక శివ, గూడూరి మహేష్, కేశవులు, పరుశురాం, టంకర శ్రీనివాస్, నర్సింహా, సంతోష, సువర్ణ, శైలజ కుమారి పాల్గొన్నారు.

## సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

నవ తెలంగాణ- మిడ్జిల్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న సర్వేకు ప్రజలందరూ సహకరి ంచాలని తహసీల్దార్ రాజు తెలిపారు. శనివారం ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను ఎంపీడీవో కలిసి పరిశీలించారు. అధికారులు ప్రతి ఇంటి సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని ప్రజల నుండి అన్ని సమా ధానాలు అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, కాంగ్రెస్ నాయకులు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత ఇన్సూరెన్స్ కల్పించిన జేకే ట్రస్ట్

నవతెలంగాణ నవాబ్‌పేట



మండల కేంద్రంలోని జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో గత వారం రోజుల పాటు కొనసాగిన ఉచిత ఇన్సూరెన్స్ గ్రామానికి చెందిన 1129 మందికి అర్హులైన వారికి ఉచిత ఇన్సూరెన్స్ చేయించామని ఆ ట్రస్ట్ చైర్మన్ లు నర్సింహ చారి సుధాకర్ చారి తెలిపారు.ఈ అవకాశాన్ని వినియోగించుకున్న అర్హులైన వారికి ఈ ఉచిత ఇన్సూరెన్స్ పొందడానికి పత్రాలను ట్రస్ట్ కార్యాలయంలో అందజేశారు. ఇలాంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను ఏర్పాటు చేసిన ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి లకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందించిన ట్రస్ట్ సభ్యులు చాలా ప్రశంసలు అందుకుంటున్నారు.మండల చరిత్రలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సామాన్య ప్రజలు సైతం ట్రస్ట్ అందించే సేవల గురించి ఆదరాభిమానాలు మరువలేనివి అని అంటున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పుట్టి ఆంజనేయులు నిరంజన్ చందు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను అమలు చేయాలి

• రానున్న నాలుగు సంవత్సరాలు పోరాటాల కాలమే
• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్







నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని వాటి అమలు కోసం నాలుగు సంవత్సరాల పాటు పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. జడ్చర్ల పట్టణంలోని సీతారాం ఏచూరి ప్రాంగణంలో రెండవ రోజు జరిగిన సీపీఐ(ఎం) మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరోగ్య హామీలు అమలు సక్రమంగా చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని త్వరగా ప్రారంభించాలని రేషన్ కార్డులు పింఛన్లు అర్హులైన వారికి అందించాలన్నారు. రైతులకు రుణమాఫీ డబ్బులను బ్యాంకులలో తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా 13వేల కోట్ల రూపాయలు రైతులకు డబ్బులు ఇవ్వాలి ఉందని ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మికులకు ఇస్తానన్న ఏడాదికి 12 వేలు ఇవ్వాలన్నారు. మహిళలందరికీ నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని కోరారు. జిల్లాలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులయిన పేదలకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ సమస్యల పరిష్కారం కొరకు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు

**రైతులందరికీ సాగుకు తాగునీరు అందించాలి**
**సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు**

పెండింగ్ లో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి రైతులందరికీ సాగునీరు తాగునీరు అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు దొరకక పట్టణాలకు వలసలు వెళుతున్నారని గ్రామాల్లోని ఉపాధి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని కోరారు.



**మార్క్సిజం ముందు ఏ సిద్ధాంతం నిలబడదు**

మహోన్నతమైన సిద్ధాంతం దానికి సరితూగే సిద్ధాంతమే ప్రపంచంలో లేదన్నారు.దోపిడీలు అరాచకాలు హింస అక్రమాలు లేని సమాజం కమ్యూనిస్టు ద్వారానే సాధ్యం అన్నారు. మార్క్సిజాన్ని రాసిన కార్ల్‌మార్క్స్‌ను అతని భార్య జెన్నీ పలు దేశాల నుంచి తరిమి గొట్టినా సిద్ధాంతం వీడలేదన్నారు. రాజ కుటుంబంలో పుట్టిన జెన్నీ ఎన్ని కష్టాలు వచ్చినా మార్క్సిజాను వీడలేదన్నారు. కటిక దారిద్రంలో ఉన్న మార్క్స్ తన కుమారుడు చనిపోతే దహన సంస్కారాలకు సైతం డబ్బులు లేక నాలుగు రోజులు ఇంట్లోనే శవాన్ని పెట్టుకున్న విషయాన్ని గుర్తు చేశారు. చిత్తశుద్ధి ఉంటే మనం ఎన్ని ఉద్యమాలు అయినా చేయవచ్చు మార్క్సిజం ముందు ఏ సిద్ధాంతం నిలబడదని ఆయన దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ రాములు, కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్,జిల్లా కార్యదర్శి ఎ రాములు, కార్యదర్శి వర్గ సభ్యులు కురుమూర్తి, పద్మ, దీప్లా, సత్తయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుల ఆర్. రాంరెడ్డి






# కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

• క్షేత్ర కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలి
• వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ఇండ్ల గుర్తింపు పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేపై సి.ఎస్. శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సందర్శించి సర్వేను పరిశీలించాలన్నారు.సర్వే పై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

**. షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

షెడ్యూల్ ప్రకారం నిర్దిష్ట వ్యవధిలోగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎంతో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సర్వేపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్ లోనీ అంశాలలో ప్రకారం ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, ఫారంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డిఆర్ డి.ఓ నర్సింహులు, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలి

• సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అలీ





నవ తెలంగాణ - మద్దూరు

రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్ ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అలీ అన్నారు. మద్దూరు మండల పరిధిలోని ,మండల కేంద్రం నుంచి ఖాజీపూర్ వెళ్లే రహదారిలో ప్రత్యేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ స్దర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు వంపులుగా ఉండి పిచ్చి మొక్కలతో ఉండడంతో ప్రయాణికులు ప్రమాదల గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. కొన్ని గ్రామాలకు వెళ్లే రోడ్లకు ఇరువైపులా నీటి గుంతలు(బావులు) ఉండడం వల్ల ప్రమాదవశాత్తు వాహనాలు ఆ నీటి గుంతలో పడిపోయి మరణించారని గ్రామస్తులు తెలిపారు. మండల కేంద్రంలో వివిధ గ్రామాల రహదారులు ఎన్నో అలాగే ఉన్నాయన్నారు.ఈ కారణాల వల్ల ఎన్ని ప్రమాదాలు జరిగినా అధికారుల మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ ప్రయాణికుల మరణాలకు కారకులు ఎవరని ప్రశ్నించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రజలు తమ ప్రాణాలను పోగొట్టు కోవడం జరుగుతుందని కావున అధికారులు స్పందించి రోడ్లకు ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు.వంపు రోడ్లను సరిచేయాలని అన్నారు. మద్దూరు పట్టణ కేంద్రం జనాభా ప్రాతిపదికన భౌగోళికంగా ఎంతో అభివృద్ధి చెందిందని కావున మద్దూరు మండలం నుండి వేరే గ్రామాలకు వెళ్లే ప్రతి రోడ్డు విస్తీర్ణం పెంచి రవాణా వ్యవస్థ బాగుపరచాలన్నారు. అలాగే పాలమూరు వయా మద్దూర్ నుండి కర్ణాటక యానగుంది వరకు ఈ రోడ్డు తక్కువ కిలోమీటర్లు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా మారిస్తే బాగుం టుందన్నారు. కార్యక్రమంలో ప్రయాణికులు సాయిలు, భీమప్ప, లాలప్ప, వాహన దారులు , తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా 2025 జనవరి ఒకటో తేదీ వరకు 18 సంవత్సరాలు వయసు నిండిన యువతీ యువకులు, దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో అన్నారు. మండల కేంద్రంలో ఓటర్ నమోదు దరఖాస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ 10 వ తేదీ వరకు ఓటర్ నమోదుకు ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాల దగ్గర బి ఎల్ ఓ లు, అంగన్వాడి కార్యకర్తలకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి నివాసం మారిన వారు జాబితాలో పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు సుగుణ, మహేశ్వరి , ఎల్లమ్మ సువర్ణ తదితరులు ఉన్నారు



## వనపర్తి సీపీఐ(ఎం) జిల్లామహాసభలకు తమ్మినేని రాక

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలోని వీపనగండ్ల మండల కేంద్రంలో ఈ నెల 10 11 తేదీలలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరై బహిరంగ సభలో ప్రసంగిస్తారని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, టి సాగర్ పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభల బహిరంగ సభకు వనపర్తి, పానగల్, రేమద్దుల, తెల్ల రాళ్లపల్లి తండా, బొల్లారం, సంగినేనిపల్లి, తూముకుంట, గోవర్ధనగిరి గ్రామాలతో పాటు అన్ని మండల కేంద్రాల నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రజా సంఘాల కార్యకర్తలు నాయకులు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వై పి రమేష్‌కు ఘన సన్మానం



నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వై పి రమేష్‌ను బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి సివిల్ సప్లయ్ అధికారిగా పనిచేసిన ఇర్ఫాన్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అతడిని వెంటనే బదిలీ చేయాలని బిసి పొలిటికల్ జెఏసి డిమాండ్ చేయడంతో గురువారం ప్రభుత్వం అతనిని మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేసి అయన స్థానంలో వై పి రమేష్ ను నియమించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసీ నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్ గౌడ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ పెబ్బేరు



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి అన్నారు. పెబ్బేరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామం లో పెబ్బేరు సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధరతో పాటు సన్న రకం కు 500 బోనస్గా అందిస్తుంది అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోదండరాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా. కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మండలం సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, శివసాయి,సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలస్వామి నాయుడు(చిన్నా), చిరంజీవి,రమేష్, రాము,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలి

మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్



నవతెలంగాణ - మదనపురం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించు కోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పి. ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తకోట పట్టణంలో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి కాంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.రైతులు వడ్ల గింజలను ఆరబెట్టుకొని తేమ 14 శాతం ఉండేలా చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, రైతులు దళారులను ఆశ్రయించకుండా సద్వినియోగం చేసు కోవాలని వెల్లడించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరుగు తా యని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని వారి ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి క్వింటాలకు ఐదు వందలు బోనస్ ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ సీఈవో బాలరాజు చారి, రైతు నాయకులు మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంద వెంకటేష్, జలంధర్‌రెడ్డి,రాములుయాదవ్,రామ్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## సంత స్థలం కోసం సంతకాల సేకరణ



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు లోని సంత స్థలాన్ని కాపాడుకునేందుకు వేణు గోపాలస్వామి ఆలయ భూమి రక్షించుకోవడానికి శనివారంసంతలో సంత సంరక్షణ సమితి సభ్యులు సంతకాల సేకరణ చేపట్టారు.సంతకు వచ్చిన గొర్రెలు, పశువుల వ్యాపారులతో పాటు వినియోగదారుల అందరితో సంత కాలను సేకరించారు. వేలాది కుటుంబాల జీవనోపాధికి ఆధారమైన స్థలం కాపాడుకునేందుకు సంరక్షణ కమిటీ కార్యాచరణలో భాగంగా సంతకాలను సేకరణ చేపట్టినట్లు సంరక్షణ కమిటీ అధ్యక్షులు గోనెల బాలస్వామి తెలిపారు. కార్యక్రమంలో గుత్తేదారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ కమ్యూనిటీ భవనానికి భూమి పూజ

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురుగా ఆలయ కమిటీ సభ్యుల కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమం శనివారం ఉదయం 7 గంటల 9 నిమిషాలకు గణపతి పూజతో మొద లయ్యే అయ్యప్ప స్వామి శరణు ఘోషతో... భూమి పూజ కార్యక్రమం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులచే జరిగింది. ఈ కమ్యూనిటీ హాల్ పూజా కార్యక్రమం పురస్కరించుకొని మరో కొంతమంది భక్తులు వస్తు రూపేనా, ధన రూపేనా విరాళాలుగా ముందుకు వచ్చారు. అందులో శ్రీరంగాపూర్ మండలం శేరుపల్లి గ్రామానికి చెందిన బంగారు.రవి 20,016/-,పొట్టు.సుబ్బయ్య 20,016/- , జగన్నాథం నాయుడు శ్రీరంగాపూర్ మండలం సింగిల్ విండో చైర్మన్‌బి10,016/-,డాక్టర్ కె.ఎం భాషా 10,016/-, కారుపాకుల సువర్ణ వెంకట రాములు 4%ష్త్ర% వార్డ్ కౌన్సిలర్ 10,016/-,బంగారు.మహేష్ 9,000/-, తో పాటుఅక్కి శ్రీనివాస్ గౌడ్ (వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు), వైస్ చైర్మన్ కర్రే స్వామి , కౌన్సిలర్లు పద్మా వేణయ్య, అశ్విని సత్యనారాయణ, పార్వతి మహేందర్ గౌడ్ గోపి బాబు,రామకృష్ణ ,మేకల సుమతి యల్లయ్య యాదవ్ డాక్టర్ జి.ఆంజనేయులు నాగసానిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జి.రాజు, డాక్టర్ పవన్ కుమార్, ఏదుల.శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ నారాయణ కొప్పునూరు సుజాత సురేందర్ శరత్ గ్యాస్ వెల్డింగ్ 5,016/- చొప్పున విరాళాలు అందించారు, వీరితోపాటు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి కమ్యూనిటీ హాలుకు వస్తు రూపేనా , ధన రూపేనా విరాళాలు అందించారని ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే.ఈశ్వర్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ప్రమోదిని, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, స్థానిక యస్.ఐ. హరిప్రసాద్ రెడ్డి, గురుస్వాములు పున్న.శ్రీనివాసులు, కర్నాటి. శ్రీనివాసు గౌడ్, హనుమంత్ రెడ్డి, మేకల. ఎల్లయ్య, కిషోర్ కుమార్,బుజ్జి, మధు, మిర్చి. వెంకటేష్ జగన్నాథం నాయుడు, ఎల్లారెడ్డి,. వెంకట్, మల్లికార్జున్ రెడ్డి, జి.బాలవర్ధన్,చిన్నరాములు, యుగేందర్ రెడ్డి, బంగారు రవి,సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో ఎలాంటి తప్పులు ఉండొద్దు : కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ లోని ఇందిరా కాలనీ, రామ్ నగర్ కాలనీలలో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు వివరాలు సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని మొత్తం 170 ఈబీలలో సర్వే మొదలు పెట్టాలని సూచించారు. 14 మంది సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయా లన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయా లన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ పూర్ణ చంద్ర, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భవిష్యత్తంతా పోరాటాల మార్గమే..!

- కమ్యూనిస్టుల ప్రభావం పెరగాలి
- జిల్లాలో పేదలకు అండగా సీపీఎం
- ఉద్యమాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం
- ఆగిన అభివృద్ధిని పాలకులు కొనసాగించాలి





ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక వనపర్తి జిల్లా కేంద్రంగా ఏర్పడింది. కొత్తగా ఏర్పడిన జిల్లాలో సమస్యలు అనేకం. మొదటి నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు పార్టీ వనపర్తి, కొల్లాపూర్ నియోజక వర్గాల పరిధిలో ప్రతి పల్లెలో రైతులు, కూలీలు, కార్మికులు, విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటాలు చేయడంతో పార్టీకి మంచి పట్టుంది. గత పదేండ్లుగా అభివృద్ధి జరుగుతున్నట్లుగా పాలకులు ప్రజలను భ్రమల్లోకి నెట్టారు. సాగునీటి రాకతో కొంత వరకు సాగు విస్తీర్ణం పెరిగినా... కార్మిక, కర్షక, రైతన్నల కష్టాలు తారాస్థాయికి చేరాయి. పట్టించుకునేవారు లేక కమ్యూనిస్టుల అండదండలతో తమ సమస్యల పరిష్కారానికి పోరుబాట పట్టారు. దాని ప్రభావమే గత ఎన్నికల ఫలితాలు. ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై భవిష్యత్‌లో పోరాటాల ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి యం.డి.జబ్బార్ చెప్పారు. జిల్లాలో సీపీఐ(ఎం) 3వ మహాసభల నేపథ్యంలో నవ తెలంగాణ యం.డి.జబ్బార్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

నవ తెలంగాణ - వనపర్తి

**నవ తెలంగాణ : మూడేళ్లుగా సీపీఐ(ఎం) చేపట్టిన కార్యక్రమాలు ఏవి?**

**ఎం.డి.జబ్బార్ :** గత మహాసభల నుంచి నేటి వరకు జిల్లాలోని కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు, విదార్థులు, యువకులు, మహిళల సామాజిక వర్గాలు, మధ్య తరగతి, ఉద్యోగుల సమస్యలపై అనేక ఆందోళనా పోరాటాలు, సదస్సులు, సెమినార్‌లు, ధర్నాలు, ముట్టడి కార్యక్రమాలు చేపట్టాం. కొన్ని డిమాండ్లు సాధించినా.. ఇంకా జిల్లాలో అనేక రకాల సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయి.

**నవతెలంగాణ : నిరుపేదల ప్రధాన సమస్య డబుల్ బెడ్‌రూం ఇండ్లపై మీ కార్యక్రమాలేవి?**

**ఎం.డి.జబ్బార్ :** రాష్ట్రంతో పాటు జిల్లాలోనూ సీపీఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుపై అనేక దశలవారీ పోరాటాలు నిర్వహించాం. ఫలితంగా ఇండ్ల కేటాంపులు జరిగాయి. పూర్తి స్థాయిలో అర్హులకు అందలేదు. ఇండ్ల స్థలాల కోసం వనపర్తి, అమరచింత, పెబ్బేరు, ఆత్మకూరులో పార్టీ ఆధ్వర్యంలో పోరాడితే సర్టిఫికెట్లు ఇచ్చారు. హద్దులు చూపాల్సి ఉంది. అమరచింతలో రెండేళ్లుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసుకొని పోరాడుతున్నారు.

**నవ తెలంగాణ : జిల్లా కేంద్రం అభివృద్ధిలో పార్టీ పాత్ర ఎలా ఉండింది?**

**ఎం.డి.జబ్బార్ :** వనపర్తి జిల్లా ఏర్పడ్డాక ముఖ్యంగా రోడ్ల విస్తరణ కార్యక్రమానికి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇండ్లు, స్థలాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం కొందరికి రాలేదు. అందరికీ ఇవ్వాలి. బాధితులకు కలుపుకొని పోరాటం చేస్తాం. అలాగే కార్యక్రమాలు చేపట్టడంతో పాత బస్టాండు పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధు లిచ్చింది. త్వరగా అభివృద్ధి పనులు ప్రారంభించాలి.

**నవ తెలంగాణ : కలెక్టరేట్ కార్యాలయానికి భూములిచ్చిన రైతులందరికీ న్యాయం జరగలేదనే చర్చపై ఏమంటారు..?**

**ఎం.డి.జబ్బార్ :** కలెక్టర్ కార్యాలయానికి గిరిజన, గిరిజనేతర రైతులంతా భూములిచ్చారు. వారికి 5 గుంటల భూమికి సర్టిఫికెట్లు ఇచ్చారు. కానీ నేటికీ నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. ఇవ్వాలి. ఆరు కుటుంబాలకు భూమిగానీ, పరిహారం గానీ ఇవ్వలేదు. అందరికీ ఇవ్వాలి.

**నవ తెలంగాణ : గత ప్రభుత్వం నిర్మించిన భవనాలు కొన్ని ప్రారంభానికి నోచుకోలేదు. వాటిపై మీ వైఖరేంటి..?**

**ఎం.డి.జబ్బార్ :** ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించి వదిలేశారు. నేటి ఎమ్మెల్యే వినియోగంలోకి తేవాలి. పెబ్బేరు రోడ్డులోని మార్కెట్‌ను, టౌన్ హాలును ప్రజలకు వినియోగపడేలా చర్యలు తీసుకోవాలి.

**నవ తెలంగాణ : జిల్లాలో గురుకుల విద్యాలయాల ఏర్పాటు, విద్యాశాఖ పనితీరుపై ఏమంటారు..?**

**ఎం.డి.జబ్బార్ :** మైనార్టీ గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. వాటికి సొంత భవనాలు నిర్మించాలి. కానాయపల్లి దగ్గర భూములిచ్చిన మైనార్టీ పాఠశాలకు భవనం పనులు ప్రారంభించాలి. వనపర్తిలో జిల్లా, మండల విద్యాశాఖాధికారులను నియమించకుండా ఇన్‌చార్జీల పాలన నడుస్తోంది. దీనివల్ల వ్యవస్థ భ్రష్టుపడుతుంది. నియామకాలు చేపట్టాలి. మిగిలిన ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి.

**నవ తెలంగాణ : గతం నుంచి ముంపు ప్రాంత రైతులను ఆదుకోవడం, పంట నష్టపరిహారాన్ని ఇవ్వడంలో ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయా..?**

**ఎం.డి.జబ్బార్ :** అవును. 2023లో చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో ఉల్లి, వరి, మిర్చీ పంటలు 10 వేల ఎకరాల్లో పంట మునిగి నష్టపోయారు. గత వర్షాలకు ఇదే ప్రాంతాల్లో 3500 ఎకరాల్లో పంటలను నష్టపోయారు. 150 ఇండ్లు కూలిపోయాయి. ఇంతవరకు ఎవరికీ ప్రభుత్వాలు న్యాయం చేయలేదు.

**నవ తెలంగాణ : జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు సరిగా పనిచేయడం లేదు. వీటిపై మీరేమంటారు.?**

**ఎం.డి.జబ్బార్ :** కృష్ణా పరివాహక ప్రాంతాలైన చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మోటార్లు చోరీకి గురయ్యాయి. ఇప్పటికీ వాటి ఆచూకి లేదు. ప్రభుత్వం మోటార్ల కోసం నిధులిచ్చినా ఇప్పటికీ వాటిని అమర్చడం లేదు. గూడెం, గోప్లాపూర్, మియాపూర్, చెల్లెపాడు, లిఫ్టులు కూడా పని చేయడం లేదు. శ్రీశైలం నిర్వాసితులకు 38 యేండ్లు దాటినా 98 జీవో ఇప్పటికీ అమలుకాలేదు. ఇది సిగ్గుచేటు. కొల్లాపూర్, వీపనగండ్ల, పెబ్బేరు మండలాల్లో 14 గ్రామాల్లో 4 వేల మందిని గుర్తించినా ఉద్యోగాలు ఇవ్వలేదు.

**నవ తెలంగాణ : నిరుద్యోగుల పక్షాన సీపీఐ(ఎం) ఎలా పని చేయబోతోంది.?**

**ఎం.డి.జబ్బార్ :** ప్రతి యేడాది నిరుద్యోగం పెరుగుతోంది. అధికారంలో ఉండే ప్రభుత్వాలు యువకులకు ఉపాధి అవకాశాలను సృష్టించాలి. కుటీర, కాగితపు, సిమెంటు పరిశ్రమలు ఈ ప్రాంతాల్లో ఏర్పాటుకు అవకాశం ఉంది. వాటికోసం నిరుద్యోగులతో కలిసి పోరాడుతాం.

**నవ తెలంగాణ : కార్మికులు, స్కీం, ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలపై మీ కార్యాచరణ ఏమిటి?**

**ఎం.డి.జబ్బార్ :** కార్మికులు, ప్రైవేట్, స్కీం వర్కర్లకు ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్, మోటారు సైకిళ్లు, పక్కా భవనాలు వంటి అంశాలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్నాం. హామీలు అమలయ్యే వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతాం.

**నవ తెలంగాణ : ప్రభుత్వ పథకాల తీరుపై మీరేమమంటారు?**

**ఎం.డి.జబ్బార్ :** ఎన్నికల పొత్తు నేపథ్యంలో కాంగ్రెస్‌కు మద్దతిచ్చి ఓట్లేశాం. వేయించాం. అనేక హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కింది. మహిళల ఆర్టీసీ ఉచిత ప్రయాణం తప్ప పెద్దగా చేసిందేమీ లేదు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, భూమాత, వ్యవసాయ కూలీలకు 12500 అమలు, పెట్టుబడి సాయం వంటివన్నీ ఆగాయి. పాడైన రోడ్లను బాగు చేయాలి. విద్యుత్ సమస్యను పరిష్కరించాలి. పంటకు బోనస్ ఇవ్వాలి. ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేందుకు పోరాటాలు ఉధృతం చేసి సాధించుకుంటాం.

**నవ తెలంగాణ : ప్రజా సమస్యల సాధనకు భవిష్యత్ ప్రణాళిక ఏంటి..?**

**ఎం.డి.జబ్బార్ :** జిల్లాలో అనేక సమస్యలు తిష్టవేశాయి. కల్తీ మద్యం, బెల్ట్ షాపుల నియంత్రణకు కృషి, డ్రగ్స్, గంజాయి వంటి చీకటి వ్యాపారాలపై పోరాటం, భూములు, ఇండ్లు కోల్పోయిన, ముంపు బాధితుల పరిహారం కోసం ఉద్యమాలు చేస్తాం. ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ కార్యాలయాల సేవలు పెరగాలి. ప్రజలకు నష్టం చేకూర్చే ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తాం.

## ఓటర్ల జాబితా తప్పకుండా ప్రదర్శించాలి



నవతెలంగాణ- వనపర్తి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల జాబితా తప్పకుండా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలోని 179, బండారు నగర్ లోని 153, 155, 156, ఇందిరా నగరలోని 117 పోలింగ్ బూత్ లను కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబి తాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశిం చారు. ఓటర్ జాబి తాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం - 7 ద్వారా తొలగిం చాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం - 8 ద్వారా చేయాలని సూచించారు. 1-1-2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవాలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచని, ఇందుకోసం బీఎల్ఓ లు ఇపుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవ కాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.బీఎల్ఓ అప్లికేషన్ ద్వారా సవరణలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్,బీఎల్ఓలు,కలెక్టర్ వెంట ఉన్నారు.

## సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలి: కలెక్టర్



**వనపర్తి :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. శనివారం సమగ్ర కుటుంబ సర్వే కీలక దశ నేటి నుంచి మొదలు కానున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్లు మానిటర్ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. తప్పులు లేకుండా సర్వేను ముందుకు తీసుకెళ్లాలని భట్టి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, సిబ్బందికి వివరాలు చెప్పాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, ప్లానింగ్ శాఖ అధికారులు భూపాల్ రెడ్డి, ఖగవాన్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



**పెబ్బేరు :** పెబ్బేరు లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం పెబ్బేరు పురపాలక కేంద్రం లో అధికారులు చేస్తు న్న సర్వేను జాయట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీ లించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## పోరుగడ్డ ..వీపనగండ్ల అడ్డా..!

- ఎర్రజెండ గుండెల్లోన ఒరిగిన వీరుల గడ్డ..
- పోరాటాల బాటలను ముద్దాడిన నేల
- వర్గ పోరాటాల్ని పదిలంగా పరుచుకున్న పల్లె.



**అనాథలకు సేద తీర్చి చేయూతనిచ్చిన జీవగడ్డ. ఈ నీటికి సొగసు ఎక్కువ.. నేడు పచ్చని పొలాలు, పాడిపంటలతో కళకళలాడుతూ, సామాజిక, జానపద కళలతో విలసిల్లుతున్న బహుజన బతుకుల మేలు కలయిక పల్లె వీపనగండ్ల.**

ఎముకల గూళ్లైనా కూలీలు, కార్మికులు, పేదల బతుకులు మారాలని అనగారిన వర్గాల విముక్తి కోసం ప్రాణాన్ని సైతంగా అర్పిస్తూ త్యాగలే, పునాదులుగా, భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థను పెకిలించి నవ సమాజ నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) మూడో మహాసభలు ఎంతో ప్రాశస్త్యం కల్గిన వీపనగండ్లలో జరపడం సంతోషకరం. నల్లమల గడ్డ కొల్లాపూర్ దాని పరిసర ప్రాంతాలైన వీపనగండ్ల, సగినేనిపల్లి, బొల్లారం, గోవర్ధనగిరి, రేమద్దుల, తెల్లరాళ్లపల్లి, కేతపల్లి, పుల్గర్ చర్ల, కల్వరాల, చిన్నదగడ తదితర గ్రామాల్లో ఉన్నవి. 1980- 90 మధ్య చూస్తే ఆనాడు కరువు కాటకాలు తోడు, కులవివక్షత, అంటరానితనం,ఫ్యూడల్ శక్తుల దౌర్జన్యాలు, దోపిడీలతో అట్టడుగు వర్గాల ప్రజలు అతాల కుతలమైయ్యారు. ఊర్లు.. తడారిన బతుకులు బక్క చిక్కిన బతుకులు, కరువు ,తీవ్ర దుర్భిక్షం కారణంగా పిల్లాపాపలతో వలసలు నిత్యంగా సాగాయి. గూడు చెదిరింది .పల్లె బోసిపోయింది.ఈ నేపథ్యంలో కొందరు ఉపాధ్యాయులు, చదువుకున్న యువకులపై వామపక్ష ప్రగతిశీల భావాలు,ఆదర్శాలు ప్రభలాయి. ఆశాకిరణమయ్యాయి.యువజన సంఘాలు ,బాలల సంఘాలు ,కూలీల సంఘాలు పెట్టి తమకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నిస్తూ,ఎదురిస్తూ వచ్చారు. గ్రామంలో భూస్వాముల, పెత్తందారుల దౌర్జన్యాలు, పీడలను వ్యతిరేకించారు. మరోవైపు నిరక్షరాస్యులకు జీతగాళ్లకు (పాలేరు) చదువు చెపుతూ వచ్చారు. పాలేరుల జీతాలు పెంచాలంటూ, హక్కులు కాపాడాలంటూ, రైతు కూలీలకు కనీస వేతనాలు చెల్లించా లంటూ, మహిళల హక్కులు కాపాడాలంటూ ప్రారంభమైన పోరా టాలు ఆయా గ్రామాల్లో ఎర్రజెండా ఎగురవేశారు. ఈ నేపథ్యంలోనే అప్పుడున్న పెత్తందారులు కాంగ్రెస్ పక్షాన చేరారు. తమ ఆగడాలను ఎదిరిస్తున్న సీపీఐ(ఎం)ని కార్యకర్తలను యువకులను ఎలాగైనా మట్టు పెట్టాలని కుట్రతో, అదే సమయంలో వచ్చిన నక్సల్ తో చేతులు కలిపారు. పగలు రాజకీయ పార్టీతో,రాత్రిపూట నక్సలైట్లతో చేరి తమ పథకాన్ని అమలు చేశారు. ఈ కుట్రలో భాగంగానే వీపనగండ్లకు చెందిన యువకిశోరం నరసింహ పై బాంబులు వేసి మట్టు పెట్టారు. ఎంతో మందిని నాయకులను, కార్యకర్తలను క్షతగాత్రులను చేశారు.ఆస్తులను ధ్వంసం చేశారు. కార్యకర్తలు చెదిరిపోయారు. ఆప్తులను, ,ఆస్తులను కోల్పోయారు.పడి లేచిన కెరటంలా సీపీఐ(ఎం) లేచింది. అడవి కాసిన వెన్నెల ఈ ప్రాంతంలో మోదుగ పూలు వనాలై పరిఢవిల్లుతున్నాయి.

.డి .హిమబిందు, వీపనగండ్ల.

## వీర తెలంగాణ సాయుధ పోరాటం వారసత్వాన్ని కొనసాగించాలి. సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- వీపనగండ్ల.



వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వారసత్వాన్ని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ శనివారం రోజు బస్టాండ్ చౌరస్తాలో వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట ఘటనల ఫోటో ఎగ్జిబిషన్ ను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ తో పాటు, పార్టీ సీనియర్ నాయకులు తూముకుంట భాస్కర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వీపనగండ్లలో రెండు రోజులపాటు సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్,సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ,సాగర్ హాజరవు తున్నట్లు తెలిపారు. మహాసభలో రైతులు కార్మికులు ప్రజలు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం భూమికోసం భుక్తి కోసం నియంతృత్వ వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఎంతోమంది వేల మంది అమరవీరులు చనిపోవడం జరిగిందన్నారు. వారి స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు పోరాటాలకు నాంది పలకాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, విధానాల వ్యతిరే కోసం కోసం భవిష్యత్తులో చేపట్టే పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల నాయకులు ఆర్ మౌలాలి, ఎండి మహబూబ్ పాషా, ఆశన్న ,ఈశ్వర్, సిహెచ్ వెంకటయ్య, మురళి, ఆది ,మహేష్,, నరసింహ, వెంకన్న ,రామకృష్ణ ,నవీన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి





నవతెలంగాణ- వనపర్తి

10 .11 తేదీలలో వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పరమేశ్వరాచారి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్ హాజరవుతారని, పెద్ద ఎత్తున పార్టీ కార్య కర్తలు ప్రజా సంఘాల నాయకులు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు డి కురుమయ్య, జి. బాలస్వామి, మదన్, రమేష్, జి. గట్టన్న, ఎల్ .బిసన్న పాల్గొన్నారు.

**వనపర్తి :** సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పానగల్ మండల కార్యదర్శి బాల్య నాయక్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ,వనపర్తి జిల్లా మూడో మహాసభలు నవంబరు 10 ,11 తేదీల్లో వీపనగండ్ల లో ఘనంగా నిర్వహించ బోతున్నమని తెలిపారు. ఈ మహాసభలను వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు , కార్మికులు, రైతులు, కూలీలు, వృత్తిదారులు పేదలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## ఇంటింటికీ విరాళాల సేకరణ

నవతెలంగాణ-ఉప్పునుంతల

అచ్చంపేట పట్టణంలో ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించనున్న నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు సందర్భంగా శనివారం రాయిచేడు, సింగారం గ్రామంలో ఇంటింటికి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యా నాయక్ మాట్లాడుతూ జిల్లా మహాసభల జయప్రదం కోసం విరాళాలు ఇస్తూ గ్రామాల నుంచి ప్రజలు స్వతంత్రంగా వేలాదిమంది తరాలిరావాలని కోరారు. ఈ మహాసభలలో జిల్లాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు తీసుకొని ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్, శంకర్ నాయక్, మండల నాయకులు గోపాల్, నాగరాజు, చంద్రయ్య వెంకటయ్య జంగయ్య లింగయ్య తదితరులున్నారు.

## సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

- ఎంపీడీవో కృష్ణయ్య



నవతెలంగాణ-ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా.. ఇలాంటి తప్పులు లేకుండా నిర్వ హించాలని ఎంపీడీవో ఈ.కృష్ణయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లుగా నియమించబడిన 17 మంది టీచర్స్, 12 మంది పంచాయతీ కార్యదర్శులు, 18 మంది స్థానిక సంస్థల, విద్యా శాఖల నాన్ టీచింగ్ సిబ్బందికి, సూపర్ వైజర్లుగా నియమిం చిన 6 మంది మండల స్థాయి ఉద్యోగులకు ఊర్కొండ రైతు వేదిక యందు సర్వే సామాగ్రి అందజేసినట్లు తెలిపారు. గత 4 రోజులుగా ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించి గుర్తించిన 6,945 గృహాలకు/ కుటుంబాల దగ్గరకు నేటి నుండి ఎన్యూమరేటర్లు వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం యందు నమోదు చేస్తారని తెలిపారు. ఎవరైనా ఇండ్ల గుర్తింపులో మిగిలిపోయినా సర్వే సమయంలో వారు కూడా నమోదు చేసుకోవచ్చుని, సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా వివరాలు సేకరించుటకు పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంకోటి, ఎంపీవో లక్ష్మణ్ నాయక్, ఎంఈఓ మురళీ మోహన్, డిప్యూటీ తహసీల్దార్ బీ.శ్రీనయ్య, ఎంపీఓ నర్సింహా, ఏపీఎమ్ సహదేవ్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానమే నిజమైన సంపద : నాగిళ్ల శ్రీశైలం



నవతెలంగాణ-బల్మూరు

మనిషికి జ్ఞానమే నిజమైన సంపద అని విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ప్రేరణ విద్య ఉద్యమం వ్యవస్థాపకులు నాగిళ్ల శ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల కళాశాలలో మోటివేషనల్ స్పీకర్, ప్రేరణ విద్యా ఉద్యమం వ్యవస్థాపకులు నాగిళ్ల శ్రీశైలంచే విద్యార్థినులకు ప్రేరణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న తపన, శ్రమను గురించి విద్యార్థులకు వివరించారు. సమాజంలో నిజమైన హీరోలు తల్లిదండ్రులు, రైతులు, సైనికులు ఉపాధ్యాయులని వివరించారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనలో ఏ విధంగా సాగాలో వివరించారు. సెల్ ఫోన్ వినియోగం పరిణామాలు, సమయపాలన, సమాజం పట్ల తల్లిదండ్రుల పట్ల బాధ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని లలితాబాయి, ఉపాధ్యాయులు జ్యోతి, విజయలక్ష్మి, స్వరూప, విజయ, మంజుల, సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలి

- జిల్లా కమిటీ సభ్యులు నందిపేట భాస్కర్



నవతెలంగాణ-తెలకపల్లి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సీనియర్ మేట్లుగా పనిచేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నందిపేట భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీనియర్ మేట్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్ట్ ఖాళీగా ఉన్న స్థానాల్లో అదే విధంగా నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలో సీనియర్ మెట్లుగా విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో ఉపాధి కూలీలను సమీకరించి పని ప్రదేశం దగ్గరికి తీసుకెళ్లి పని చేయించి ఆన్‌లైన్ హాజరు నమోదు చేసి మళ్లీ కూలీలతోపాటు ఇంటికి వచ్చేవరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ కూలీలతో పాటు పనిచేస్తున్న పని భారంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి కూలి వెనక అదనంగా రెండు రూపాయలు వచ్చేదని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. పనికి తగ్గ వేతనం రాక వచ్చే వేతనంలోనే మొబైల్ రీఛార్జ్, ద్విచక్ర వాహనాల పెట్రోల్ ఖర్చు అవుతుండగా మిగిలదేమీ లేకపోవడంతో సీనియర్ మేట్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాకాస మండల నాయకులు చిన్న రాయుడు, దశరథం తదితరులు పాల్గొన్నారు.


## ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-వెల్దండ

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు. శని వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాన్ని తహసిల్దార్ సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో 39 పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక ఓటర్ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఫారం 8 ద్వారా ఓటర్ కార్డులు తప్పులు సవరించుకునే అవకాశం కలగని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకర్ నాయక్ తదితరులున్నారు.

## తెప్ప శ్రీనుకు ఇంటర్నేషనల్ అప్రిసియేషన్ పిన్ అవార్డు



కందనూలు : సమాజ సేవలకు గాను రీజియన్ చైర్పర్సన్ లయన్ తెప్ప శ్రీనుకు ఇంటర్నేషనల్ అప్రిసియేషన్ పిన్ అవార్డును శుక్రవారం సికింద్రాబాద్ లయన్స్ భవన్‌లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఏ క్లబ్ లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ వేదికగా అనేక సమాజ సేవ కార్యక్రమాలు చేస్తూ లైనిజంలో అనేక మంది యువతను ప్రొత్సహించి, అంతేగాక వారిని లైనిజం లో జాయిన్ చేసుకొని వారి ద్వారా నిరుపేద విద్యార్థులకు, నిరుపేద ప్రజలకు విద్య, వైద్య అనగా మెగా హెల్త్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, మారు మూల గ్రామాలలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు 12 లయన్స్ క్లబ్ సభ్యులతో నిత్యం సమాజ సేవలకు గాను లయన్స్ ఇంటర్నేషనల్ 320ఏ గుర్తుంచి రీజియన్ చైర్పర్సన్ లయన్ తెప్ప శ్రీనుకు ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డా.జి.బాబురావు పీఎంజెఎఫ్ చేతులమీదుగా ఇంటర్నేషనల్ అప్రిసియేషన్ పిన్ ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ లయన్ డా.కోటేశ్వరరావు, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.మహేందర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
# నాగర్‌కర్నూల్
3
ఆదివారం | నవంబర్ 10, 2024 | www.navatelangana.com


## గెస్ట్ లెక్చరర్ల న్యాయ పోరాటానికి సంపూర్ణ మద్దతు

- ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత



కందనూలు : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల న్యాయ పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రభుత్వ కళాశాలల అతిథిగా అధ్యాపకుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత పదేళ్ల నుంచి ప్రభుత్వ కళాశాలలో పేద, నిరుపేద విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న అతిథి ఆధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అతిథి అధ్యాపకుల బోధన నిర్విరామ, కృషి వల్ల పేద విద్యార్థులు సమాజంలో మానవిత విలువలతో కూడిన విద్యను పొందుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారంగా అతిథి అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ 12 నెలల జీతంతో కూడిన నెలకు రూ.42 వేల వేతనం తక్షణమే అమలు చేయాలన్నారు. లేనియెడల ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు కావాలి కృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడ్, బాలరాజ్, రవీందర్ గౌడ్, సుధాకర్, రాములు, హరిణి, దీపిక, దశరథం, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయాలి

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను కలెక్టర్లు, ఎన్యుమరేటర్లు నిబద్ధతతో పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి మధిర నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, రాష్ట్రస్థాయి అధికారులకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై పలు సూచనలు సలహాలను అందజేశారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)పై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించడానికి అవసరమైన సమాచారం సేకరణ కొరకు సర్వే నిర్వహిస్తుందని ప్రజలందరూ అందుకు సహకరించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై విస్తృత అవగాహన ప్రజలకు కల్పించాలన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక ప్రజా ప్రతినిధులు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యమైన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లను, ప్రణాళికా శాఖ అధికారులను అభినందించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్‌లో మొత్తం 56 అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఎన్యూమరేటర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అదనంగా ఎన్యూమరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని, సూపర్వైజర్లతో, జిల్లా అధికారులతో నిరంతరం పర్యవేక్షణ జరపాలని, డాటా ఎంట్రీ చేయడానికి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్యూమరేటర్లకు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచాలని, వారికి తలెత్తే సందేహాలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు.సర్వేకు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు.సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపీడీఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లు ఎదుర్కునే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్, డీఈఓ గోవిందరాజులు, డీఆర్డీపీ పీడీ చిన్న ఓబులేసు, సీపీఓ లక్ష్మయ్య, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కొండంత.. ఎర్రజెండ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



పేద ప్రజలకు కొండంత అండ.. ఎర్రజెండా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శనివారం కొల్లాపూర్‌లో సీపీఐ(ఎం) రెండవ మహాసభల ప్రారంభసూచికగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు నరసింహ జెండా




ఆవిష్కరించారు. తదనంతరం పార్టీ శ్రేణులు కొల్లాపూర్ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ఎండీ.సలీం, లలితమ్మ అధ్యక్షతన మహాసభ ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంతంలో పేద ప్రజల కోసం ఇండ్లు కావాలని భూములు కావాలని, పరిశ్రమలు కావాలని, సాగునీరు, ప్రాజెక్టులు కావాలని పెద్ద ఎత్తున పోరాటం చేసిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ మొదలై నెలరోజులు కావస్తున్నా రైతులకు ఇంతవరకు అమలు చేయలేదన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఎక్కడికక్కడ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను ఆదానీ, అంబానీలకు కట్టబెడుతూ దేశంలో నిరుద్యోగం పెరగడానికి కారణమవుతుందన్నారు. అంతే కాకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో, కులాల పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజలను చిన్నాభిన్నం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని గుర్తు చేశారు. కాబట్టి రాష్ట్ర కాంగ్రెస్, కేంద్ర బీజేపీ ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివ వర్మ, నాయకులు కిరణ్, బాలపిరు, అశోక్, సురేందర్, బత్తిన రాజు, రామకృష్ణ, బాలు నయక్, సంజీవ్, సాయి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ - తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కలెక్టర్ శనివారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. గన్నోజు లింగమూర్తి ఇంటిదగ్గర వారి కుటుంబ వివరాలను స్వయంగా అడిగి తెలుసుకుని సర్వే ఫారంలో పొందుపరిచారు. ఒక్కొక్క కుటుంబంలోని అందరి సమగ్ర వివరాలను తెలుసుకొని ఖచ్చితమైన సమాచారాన్ని ఫారంలో నింపాలని పంచాయతీ కార్యదర్శి ఉమాదేవికి సూచించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో భాగంగా అధికారులు తమ ఇంటిని సందర్శించినప్పుడు ప్రతి ఒక్కరు సహకరించి తమ కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో జాకీర్ అలీ, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ వెంకటయ్య, సూపర్వైజర్ రామస్వామి, ఎన్యూమరేటర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, గ్రామ యువకులు రాజవర్ధన్ రెడ్డి, మహేష్, చెన్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ :** మండలంలో ప్రారంభమైన సామాజిక ఆర్థిక సమగ్ర సర్వే నమోదు ప్రక్రియను జిల్లా ప్రత్యేక అధికారి రవి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో


తెలకపల్లిలో..

తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఆర్ఐ శంకర్‌నాయక్, ఎంపీఓ లక్ష్మణ్, కార్యదర్శి గిరి, సింగిల్ విండో డైరెక్టర్ మొట్ట వెంకటయ్య గౌడ్, నాయకులకు కిష్టాలు, శివరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మాజీపేట :** మండలంలో చేగుంట, తిమ్మాజీపేట గ్రామంలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను ఆర్డీవో ఏ.సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఒక కుటుంబ సర్వే పూర్తయిన వెంటనే ఆ ఇంటి గోడ పైన స్టిక్కర్ అతికించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో దేవమ్మ తదితరులు ఉన్నారు.

**బిజినేపల్లి :** మండలంలో శనివారం ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను బిజినేపల్లి గ్రామంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ సందర్శించి తగు సూచనలను ఎన్యుమరేటర్లకు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో జీ.కథలప్ప, తహసీల్దార్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లి :** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీ లాల్ మండల కేంద్రంలో జరుగుతున్న ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే తదితర


వెల్దండలో..

అంశాలను సరిగా ఉన్నాయా లేవా అని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఆయన వెంట స్థానిక ఎంపీడీవో నాగేంద్రం తదితరులు ఉన్నారు.

**తాడూరు :** మండలంలో ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ ఇంటిని సర్వే మండల వ్యాప్తంగా మొదటిరోజు ప్రారంభించామని మండల నోడల్ అధికారి రామార్జునా తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీఓ బ్రహ్మచారి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.


పెద్దకొత్తపల్లిలో..


తాడూరులో..


తిమ్మాజీపేటలో..


బిజినపల్లిలో..



# యువత క్రీడలపై దృష్టి సారించాలి



- మున్సిపల్ చైర్మన్ సత్యం

నవతెలంగాణ -కల్వకుర్తి

యువత క్రీడలపై ప్రత్యేక దృష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక లను శనివారం అథ్లెటిక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అండర్ 8, 10, 12 క్రీడాకారులను ఎంపిక చేసిన అనంతరం మంచిర్యాల జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారని ప్రధాన కార్యదర్శి స్వాములు తెలిపారు. దాదాపు 250 మంది క్రీడాకారులు ఎంపికలలో పాల్గొన్నారు అని తెలిపారు. క్రీడాకారుల ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అథెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే పట్టుదలతో ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ పరుశురాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, శీను యాదవ్, వైస్ చైర్మన్ షాహిద్, సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కౌన్సిలర్ తాహెర్ అలీ, కొకరాజు, రవి, పరుశరాముడు, ముజ్జు, వెంకటేష్, రవీందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
గద్వాల - నారాయణపేట
ఆదివారం | నవంబర్ 10, 2024 | www.navatelangana.com

## విజయవంతంగా ఇంటింటి సర్వే : కలెక్టర్



**నవతెలంగాణ-జోగులాంబ గద్వాల**

జిల్లాలోని అన్ని గ్రామాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఉదయం నుండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా కొనసాగుతుందనీ, అసత్య ప్రచారాలను నమ్మవద్దని గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం.సంతోష్ ప్రజలకు తెలియజేశారు.

రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఈథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో కలిసి గ్రామ ప్రజలు నిరసన తెలుపుతున్నారని, ఈ వార్తను పొరపాటున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గ్రామంలో ప్రజలు అడ్డుకుంటున్నట్లు ప్రచారం చేయడం సరికాదని అందులో వాస్తవం లేదని, ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మకూడదని, అసత్య వార్తలు ప్రచురించరాదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను నిర్వహించడం జరుగుతుందని, పొరపాట్లకు ఎలాంటి తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా జిల్లాలో శనివారం ఉదయం నుండి అన్ని గ్రామాలలో సర్వే విజయవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రజలందరూ నిర్భయంగా పూర్తి సమాచారాన్ని ఇమ్యునరేటర్ లకు అందజేస్తూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదు చేయాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**నవతెలంగాణ - జోగులాంబ గద్వాల**

హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే కూడా పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులతో మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్‌లో మొత్తం 56 అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేకు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, జడ్పీ సీఈవో కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా సర్వే చేయాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం.సంతోష్










**నవతెలంగాణ-జోగులాంబ గద్వాల**

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శనివారం ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామంలోని తొమ్మిదో వార్డులో నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడీ టీచర్ నారాయణమ్మ సర్వే నిర్వహిస్తున్న ఇంటిని పరిశీలించి సర్వేను తెలుసుకున్నారు. ఇంటి యజమానితో పాటు కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి పొందుపరిచిన కోడ్ నెంబర్లను వేయాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పార్ట్-1లో యజమాని వివరాలతో పాటు పార్ట్-2లో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు వార్షిక ఆదాయం తదితర వివరాలను పొందుపరచాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏన్యుమరేటర్‌కు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీపీఓ శ్యాంసుందర్, తహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో ఎండి.అజర్ మొహియుద్దీన్ తదితరులున్నారు.

**గట్టు :** మండల కేంద్రంలోని కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా గట్టు గ్రామపంచాయతీ నందు తహసిల్దార్ సరితా రాణి, ఎంపీడీవో చెన్నయ్య సమగ్ర సర్వే భాగంగా గట్టు గ్రామపంచాయతీ గ్రామంలోని సర్వే నిర్వహిస్తుండగా తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పరిశీలించారు.

**మల్దకల్ :** మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో తెలంగాణలో ఈనెల 6 నుంచి సమగ్ర కుల గణన నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికి వచ్చి కులంతో పాటు అనేక వివరాలు సేకరిస్తున్నారు. దాదాపు మూడు వారాల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రభుత్వంతో సమానంగా కాంగ్రెస్ పార్టీ కూడా ఉత్సాహంగా పనిచేస్తోంది. కులగణన నేపథ్యంలోనే కాంగ్రెస్ నాయకులు, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కులగణన ప్రారంభించారు. ఈ సర్వే కోసం సుమారు 48వేల మంది ప్రభుత్వ సిబ్బంది పనిచేయబోతున్నారు. జిల్లా స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం సర్వేకు సహకరించాలని టీపీసీసీ ఆదేశాలు కూడా జారీ చేసింది. ఇప్పటికే కాంగ్రెస్ జిల్లా స్థాయిలో సర్వేకి సన్నాహక సమావేశాలు పెట్టుకుంది. బూత్ లెవెల్ నుంచి దీనిపై పని చేయాలని ఆదేశాలున్నాయి. ఈ కుల గణనకు సంబంధించి గాంధీ భవన్‌లో సన్నాహక సమావేశం కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితి సెక్రటరీ శివన్న, డీలర్ ఓబులేసు, టీచర్ ఐశ్వర్య, శ్రీలత, కొళాయి సవారి పాల్గొన్నారు.

## సర్వేను పర్యవేక్షించిన కలెక్టర్

**నారాయణపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కులగణన సర్వే శనివారం నుండి ప్రారంభమైంది. నారాయణపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో ఇంటింటి కులగణన సర్వే నిర్వహిస్తున్న సమయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిని పకడ్బందీగా సర్వే నిర్వహించాలని తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు సర్వేపై ఎలాంటి సందేహాలు ఉండరాదని సూచించారు. అదేవిధంగా నారాయణపేట పట్టణంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శనివారం ప్రారంభమైనది. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 24 వార్డులలో 89 ఎన్యుమరేటర్లు, 10 సూపర్ వైజర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. పట్టణ ప్రజలు ఇంటికి వచ్చే ఏనుమారేటర్లకు సహకరించి సరైన సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమీషనర్ సునీత కోరారు. పట్టణంలో పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ పర్యటించి సర్వేను పరిశీలించారు.










**ఊట్కూర్ :** మండలంలోని గ్రామాలలో కుల గణన సర్వే కొనసాగుతుంది. శనివారం మండల పరిధిలోని పగిడి మారి గ్రామంలో జరిగే కుల గణన సర్వేను తహశీల్దార్ చింత రవి, అలాగే మొగ్దుంపూర్ గ్రామంలో జరుగుతున్న కుల గణన సర్వేను నోడల్ అధికారి ధనంజయ గౌడ్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కులగణన సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పగడబందీగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ :** మండల కేంద్రంలో శనివారం ఇంటింటి సర్వేను జిల్లా పంచాయతీ ఆఫీసర్ కృష్ణయ్య సందర్శించారు. డీపీఓ వెంబడి ఎంపీడీవో కొండన్న, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్ రెడ్డి, పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణానికి హాని చేసే ఫ్యాక్టరీల అనుమతులు రద్దు చేయాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**నవతెలంగాణ-జోగులాంబ గద్వాల**

ప్రజలకు హాని కలిగించే ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారు పరిధిలో ప్రజలకు ప్రజా జీవనానికి హాని కలిగించే ఇథనాల ఫ్యాక్టరీను నిర్మించే ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎమ్మెల్యే ఆయా గ్రామాల ప్రజలు రైతులతో కలిసి ఇథనాల్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్న పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. పచ్చని పొలాలకు, ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఇథనాల్ ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలాన్నారు. ఫ్యాక్టరీ నిర్మించడం వల్ల గాలి, నీరు, ప్రజలు తినే ఆహారం కాలుషితం అవుతుందని, దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. గ్రామంలో రైతులు పండించే పచ్చని పైర్లు నల్ల రేగడి భూముల బీడులు బారి వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయన్నారు. స్థానికంగా ప్రజా సేకరణ ఎలాంటి అనుమ తులు లేకుండా గ్రామ శివారి పరిధిలో పరిశ్రమ యజమాన్యం ఇట్టి ఫ్యాక్టరీని నిర్మించుటకు సరైనది కాదని కనీసంగ్రామపంచాయతీ అనుమతి కూడా లేకుండా నిర్మించడం సరికాదన్నారు.పరిశ్రమ నిర్మా ణం కోసం సేకరించిన భూమికి అనుకుని గత ప్రభుత్వం హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారని పంటలు వేశారని ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవు తుందని, అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నదానవాడ గ్రామం ముప్పుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించి భూమికి ఆనుకొని ఉన్నదని ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతు లు ఇచ్చిందని ఎమ్మెల్యే గారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందు లను గమనించకుండా ప్రజా అభిప్రాయ సేకరణ లేకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమ తులు ఇవ్వడం సరికాదన్నారు. ప్రజలకు, రైతులకు ప్రజా జీవనానికి హాని కలిగించే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం సరి కాదని, ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలి. కానీ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నడుచుకోవడం సరికాదన్నారు. అలంపూర్ నియోజకవర్గ ప్రజలని కాపాడుకోవడం నా బాధ్యత అని ఎమ్మెల్యే విజయు డు అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌యస్‌వి జిల్లా కో-ఆర్డినేటర్ పల్లయ్య, అయిజ మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు వీరేష్, చిన్న ధన్వాడ, నారాయణ, నసన్నూరు లక్ష్మన్న, పెద్ద ధన్వాడ జయరాం రెడ్డి, హనుమంత్ రెడ్డి, మోహన్ రావు, అలెగ్జాండర్, నాగరాజు, మాచర్ల శ్రీనివాసులు, పరమేష్, పెద్ద ధన్వాడ ఈరన్న గౌడ్, పరమేశ్వర్ గౌడ్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## 'ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి'



**నారాయణపేట :** జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ సరేష్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు, రాష్ డ్రైవింగ్ చేయరాదు, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సంతోష్, ఆంజనేయులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**నవతెలంగాణ-మక్తల్**

బీస్వతంత్ర భారతదేశ చరిత్ర లోనే తొలిసారిగా కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణన కు నిర్ణయం తీసుకొని అమలుపర చడం చారిత్రాత్మకమని మక్తల్ కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకొని, మిఠాయిలు తినిపించుకున్నారు. కాంగ్రెస్ నేతలు మాట్లా డుతూ ఇప్పటివరకు దేశంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంతో మంది సరైన ప్రాతినిధ్యం లేక మరుగున పడ్డారని.. అలాంటి వారందరి లెక్కలు తీసేందుకు కులగణన దోహదపడుతుందన్నారు. కులగణనతోనే వెనుకబడిన బలహీనవర్గాలన్నింటికీ సరైన న్యాయం దక్కుతుందని తెలిపారు. కులగణనకు ప్రజలందరూ సహకరించాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు చొరవ తీసుకొని కులగణన సర్వే సజావుగా సాగించడంలో తమ వంతు కృషి చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవి కుమార్, మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, కో-ఆప్షన్ నెంబర్ షంషుద్దీన్, మాజీ సర్పంచ్ చంద్రకాంత్ గౌడ్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నూరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాభి శిల ప్రతిష్టపానకు ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-క్రిష్ణా**

నాభి శిల సీతల దేవి(బొడ్డురాయి) విగ్రహం ప్రతిష్టపానా పురస్కరించుకొని మండలం కేంద్రంలోని క్షిరలింగేశ్వర మాహాస్వాములు దేవాలయం ప్రాంగణంలో శనివారం తెల్లవారు జామున వేద పండితులు నారాయణ భట్, గిరిషి జోషి, సురేష్ భట్, ప్రఫుల్ జోషి, గిరి ఆచార్య, నరసింహ జోషి, సచిన్ భట్ ఆధ్వర్యంలో గోవు పూజలు, పుణ్య వచానం ధాన్యా దివాస్, మంటపం దేవత అహ్వనం, నవగ్రహ హోమం పూజలు, మహ మంగళరాతి నిర్వహించారు. అనంతరం నాభిశిలా విగ్రహం ప్రతిష్టపానా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, నాభి శిల విగ్రహం ప్రతిష్టపానకు ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి, శ్రీహరి, ఎంపీ డీకే.అరుణ, వృషభ లింగేశ్వరా మాహస్వాములు, సోపానాథ్ మహస్వాములు, పంచమ సిద్దలింగ మాహస్వాములు, క్షిర లింగేశ్వరా మాహస్వాములు, మల్లికార్జున ముత్యాలు రానున్నట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాభి శిలా విగ్రహం ప్రతిష్టపన కమిటీ సభ్యులు మంజునాథ్, నాగేంద్ర, రతన్, కృష్ణ, సోలాపూర్ నాగేంద్ర, రెడ్డి, బాబు, శక్తి సింగ్ తాకూర్, దిలీప్, జగన్నాథ్ నాయక్, శంకర్ నాయక్, సంగప్ప, లక్ష్మి సింగ్ ఠాకూర్, నాగేంద్ర, ప్రజాప్రాతినిధులు అంజన్నమ్మ, సురేష్, శంకరప్ప, జవర్‌లాల్, కిష్టప్ప, తాయప్ప గౌడ్, మహేష్, తిమ్మాప, అరవింద్, నాగేష్ కోరి, నాగరాజ్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

- ఏడిఈ ఎన్.గోవిందు, ఏఈ చిన్నయ్య



**నవతెలంగాణ-మల్దకల్**

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుం దని విద్యుత్ శాఖ ఏడీఈ ఎన్.గోవింద్, ఏఈ చిన్నయ్య తెలిపారు. జోగులాంబ విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి ఆదివారం ఉదయం 11గంటల నుంచి 2గంటల వరకు 132కేవీ ఎస్-ఎస్ గద్వాల సబ్ స్టేషన్ నుంచి వెళ్ళు, 33కేవీ మల్దకల్ ఫీడర్‌పై చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ అంతరాయం కలిగించే వాటిని తొలగిం చడం, ఇన్ లైన్ ఏబీ స్విచ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ఏఈ చిన్నయ్య 10.11.2024 నాడు మల్దకల్ మండలంలోని 33/11కేవీ ఎస్ఎస్ మల్దకల్ 33/11కేవీ ఎస్-ఎస్ మల్లందొడ్డి పరిధిలోని మల్దకల్, శేషంపల్లి, నేలిపల్లి, ఎల్కూర్, కుర్తిరావులచెరువు, విఠలాపురం, గార్లపాడు, చిప్పదొడ్డి, పెద్దొడ్డి, ఎద్దులగూడం గ్రామాలకు అలాగే ఇటిక్యాల మండలంలోని 33/11కేవీ ఎస్ఎస్ సాతర్ల పరిధిలోని సాతర్ల, వావిలాల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. విద్యుత్ వినియోగదారులు రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారితో సహకరించగలరని లైన్‌మెన్ మురళి తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ



**నవతెలంగాణ-ధరూర్**

ధరూర్ మండల కేంద్రానికి చెందిన కుర్వ బుచ్చన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మృతి దేహన్ని కి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట డీఆర్.శ్రీధర్, కుర్వ శ్రీనివాసులు, ధరూర్ రవి, దేవన్న, లజార్, సవారన్న తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ బంగ్లాకు హౌస్ హోల్డ్ స్టిక్కర్



**నవతెలంగాణ-నారాయణపేట**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా హౌస్ హోల్డ్ స్టిక్కరింగ్ శనివారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారిక బంగ్లాకు ఆ బ్లాక్ ఎన్యుమరేటర్ వేశారు. సర్వేకు వచ్చిన సిబ్బంది కలెక్టర్ బంగ్లాకు స్టిక్కర్ వేయగా, హౌస్ హోల్డ్ స్టిక్కరింగ్ సర్వే ఎలా కొనసాగుతుందని కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## ఒంటిపూట బడుల నిర్ణయం సరికాదు : ఎస్ఎఫ్ఐ



**నవతెలంగాణ-నారాయణపేట**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుల గణన సర్వే కోసం ప్రభుత్వ టీచర్లను కేటాయించి, ఒక్కపూట పాఠశాల, తర్వాత సర్వే చేయడం కోసం పాఠశాలలకు పూట సెలవు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, పాఠశాలను యథావిధంగా కొనసాగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

## ఖో-ఖో యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలకు బిజ్వార్ విద్యార్థులు ఎంపిక



**నవతెలంగాణ-ఊట్కూర్**

మండల పరిధిలో నిబిజ్వార్ గ్రామంలోని నలుగురు విద్యార్థులు(ఎస్ఎల్‌డిసి)లో డిగ్రీ చదువుతున్నారు) ఖో-ఖో క్రీడలో పాలమూరు యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని గ్రామస్తులు పేర్కొన్నారు. జి.కమలాకర్, ఎస్.అశోక్, జి.సానాళిక, బి.నిఖిత పాలమూరు యూనివర్సిటీలో జరిగిన ఖో-ఖో జట్టు ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టులో చోటు సంపాదించారన్నారు. ఎంపికైన ఈ నలుగురు విద్యార్థులు త్వరలో తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో జరుగబోయే ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్సిటీ పోటీలలో పాలమూరు యూనివర్సిటీ జట్టు తరపున పాల్గొంటారన్నారు. బిజ్వార్ గ్రామం నుంచి నలుగురు విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో పాల్గొనడం గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు గతంలో పాఠశాల స్థాయిలో ఆనంద్ ప్రోత్సహంతో ఖోఖో నేర్చుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో పాల్గొని గ్రామానికి క్రీడలలో మంచిపేరు తీసుకొచ్చారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మరి ఎన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## పోలింగ్ స్టేషన్‌లను పరిశీలన



**నవతెలంగాణ-ఊట్కూర్**

ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆదివారం జరిగే ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంపియన్‌ను మండల పరిధిలోని 18 పోలింగ్ స్టేషన్‌లను శనివారం తహసిల్దార్ చింతా రవి పరిశీలించి పలు సూచనలు చేశారు. పగిడిమారి-2, ఓబులాపూర్-1, అమీన్‌పూర్-2, ఊట్కూర్ -11, తిప్రస్‌పల్లి-2 పోలింగ్ స్టేషన్‌లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎస్ జీహెచ్ఎంఏ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**నవతెలంగాణ-నారాయణపేట**

నారాయణపేట జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా కార్యవర్గం ఎన్నికలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం హాలులో శనివారం జరిగాయి. ఈ ఎన్నికలలో నారాయణపేట జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు కృష్ణ, గిరిధర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులుగా కృష్ణ మండలం ముడుమాల్ జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయు లు నిజామొద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి మండలం నిడ్జింత జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, కోశాధికారిగా బాలాజీ, రాష్ట్ర కౌన్సి లర్‌గా శంకర్ నాయక్, సత్యనారాయణ సింగ్‌లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం లు కృష్ణ రెడ్డి, శేఖరయ్య, గౌరమ్మ, కుసుమ, భారతి, చంద్రకళ, నాగరత్న, గోవర్ధన్ పాల్గొన్నారు.

## రెండు ఎద్దులు రెండు ఆవుల అపహరణ

**నవతెలంగాణ - జోగులాంబ గద్వాల**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోనీ దౌదర్‌పల్లి 7వ వార్డుకి చెందిన రాజు అనే రైతుకు సంబంధించిన రూ.2.50 లక్షల విలువచేసే రెండు ఆవులు, రెండు ఎద్దులు కొండపల్లి రోడ్డులోని రంగారెడ్డి మిల్లు సమీపంలో ఉన్న పొలం దగ్గర కట్టేసిన మూగజీవాలను అర్ధరాత్రి దాటిన తర్వాత దొంగిలించినట్లు రాజు తెలిపారు. ఎద్దులు, ఆవులు ఎక్కడైనా కనిపిస్తే సమాచారం ఇయ్యాలని కుటుంబ సభ్యులు కోరారు.

## ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలి

- బీఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య



**నవతెలంగాణ - జోగులాంబ గద్వాల**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై శుక్రవారం జరిగిన నల్గొండ సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య ఐజ మండల పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ కేసీఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి పైన తక్షణమే చర్యలు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ ఎస్వి మండలం అధ్యక్షుడు మత్తాలి, మైబు, రాజు, రమేష్, సురేష్ ఉన్నారు

## 'ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి'



**నవతెలంగాణ - జోగులాంబ గద్వాల**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రెండవ శనివారం పాఠశాలలను నడుపుతున్న పాఠశాలలకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌టీఎస్ఎఫ్ నాయకులు, సుభాన్, యూఎస్ఎఫ్ఐ నాయకులు రంగస్వామి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నడుస్తున్నందున గద్వాల మండల విద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో సంబంధిత అధికారులను పలు ప్రైవేట్ పాఠశాలలు, విశ్వ భారతి టెక్నో స్కూల్, కాకతీయ టెక్నో స్కూల్, విశ్వేశ్వరయ్య హై స్కూల్, అగస్త్య హై స్కూల్ తనిఖీ చేయండం ద్వారా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు బందు చేయడం జరిగింది. ప్రతి విద్యా సంవత్సరం రెండవ శనివారం, ఆదివారాలలో స్పెషల్ క్లాస్ అంటూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో క్లాసులు నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పలు ప్రైవేట్ పాఠశాలలు ఉదయం 6గంటలకు తరగతులు ప్రారంభించి సాయంత్రం 7గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారనీ, చిమ్మ చీకటిలో విద్యార్థులు ఇంటికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. ఈ నడిగడ్డ ప్రాంతంలో ఇప్పటికే ఆకతాయిలు, ప్రేమోన్మాదులు ఎక్కువై మైనర్ బాలికలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. స్త్రీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చిమ్మ చీకటి వరకు తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఫంక్షన్ హాల్ ప్రారంభం

**మల్దకల్ :** మండల కేంద్రంలో ఆదిశిలా క్షేత్రం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుక నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం ఫంక్షన్ హాల్‌ను శనివారం మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి ప్రారంభిం చారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దగ్గర కళ్యా ణోత్సవాలు జరపడానికి వీలుగా ఉంటుందన్నారు.

